# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు





డ్రగ్స్ నుంచి యువతను కాపాడుదాం : సీపీ | 2

సంపుటి : 01 | సంచిక : 200 | వరంగల్ | బుధవారం, 29 ఏప్రిల్ 2026 | పేజీలు : 02

# ఆయిల్ పామ్ తోటలపై అవగాహన

## పాల్గొన్న టీజి ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

తొర్రూరు, పాలకుర్తి వాణి: ఆయిల్ ఫామ్ తోటలపై మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపరాలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం రైతుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పథకాల ఫలితంగా ఈ సదస్సు చేపట్టారు. ముఖ్య అతిథులుగా టీజి ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై రైతులకు మార్గనిర్దేశం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. జంగా రాఘవరెడ్డి



మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దూరదృష్టి నిర్ణయాల వల్ల ఆయిల్ పామ్ సాగు వేగంగా విస్తరిస్తోందని ప్రశంసించారు. రైతులకు పూర్తి స్థాయి మద్దతు, కొనుగోలు హామీ, మార్కెట్ సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత బలపరుస్తోందని పేర్కొన్నారు.






# WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# అధికారులు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలి

■ **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రజలు అపోహలకు లోను కాకుండా, సాధారణ అవసరాలకు మాత్రమే ఇంధనం( పెట్రోల్, డీజిల్ )కొనుగోలు చేయాలని, అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. జిల్లాలో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వల అంశం మీద మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నీ బంకుల్లో తహసీల్దార్, సివిల్ సప్లై, పోలీస్, లీగల్ మెట్రాలాజి శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఉన్న నిల్వలని పరిశీలించాలన్నారు. అదనపు కలెక్టర్ బెన్ షాలోం, జనగాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డివో లు గోపిరామ్, వెంకన్న, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ,ఆరోగ్య, విద్య, వైద్య,సంక్షేమ శాఖల అధికారులు, పెట్రోల్ బంక్ డీలర్లు పాల్గొన్నారు



## కాలువ ఇలా.. సాగునీరు పారేదెలా!

**పాలకుర్తి, పాలకుర్తి వాణి : జనగామ జిల్లా పాలకుర్తి మండలం లో పలుచోట్ల దేవాదుల కాలువలతో దశలవారీగా సాగునీరు అందుతుంది. ప్రధాన కాలువ తో పాటు పలుచోట్ల అంతర్గత కాలువలను శుభ్రం చేయకపోవడంతో అధ్వానంగా మారాయి. పిచ్చి మొక్కలు, పూడిక మట్టితో పూర్తిగా నిండిపోయి సాగునీరు సజావుగా పారలేకుండా ఉంది. నీటిపారుదల శాఖ అధికారులు జోక్యం చేసుకొని కాలువలను శుభ్రం చేయాలని రైతులు కోరుతున్నారు.**




## డ్రగ్స్‌కు బానిసలు కాకుండా
# యువతను కాపాడుకుందాం

■ **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** డ్రగ్స్‌కు బానిసలుగా మారకుండా యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు తెలియజేసారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ముందుగా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసుల పురోగతికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందజేసారు. డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు రవి, బాలస్వామి, సురేష్‌కుమార్, ఏసిపిలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో తండ్రి ఆత్మహత్య

**కుటుంబ కలహాలే కారణమని వినికిడి**



తొర్రూరు, పాలకుర్తి వాణి: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ కలహాలతో ఇద్దరు పిల్లలకు ఊరి వేసి తండ్రి తాను కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతులు అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుమ్ షావలి (35) ఇద్దరు పిల్లలు విలష్ (05) వికేష్ (03) గా గుర్తించారు. ఈ సంఘటన పట్టణంలో విషాదం నింపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉపాధి కార్మికులకు మజ్జిగ పంపిణీ



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** ఎండల తీవ్రత దృష్ట్యా స్టేషన్ ఘనపూర్ మండలం పాముసూర్ గ్రామంలో వికసిత్ భారత్‌రోజ్‌గర్2025 పథకం కింద పని చేస్తున్న కార్మికులకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పని చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన ఆయన, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగెందర్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు కిషోర్, సంపత్, కళ్యాణ్, రంగు రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341